


## అడల్ట్స్ ఓన్లీ!

# అమ్మడూ...!

-మువ్వా శ్రీనివాస్

''అమ్మడూ...!''

కొత్తగా ఎదురింటి మేడమీద తనలాగే ఒంటిదైన ఒంటరిగదిలో చేరిన అభిమన్యు ఆఫీసు నుంచి వచ్చి ఇంటి ఓనరు గారి మూడేళ్ళ మనవరాల్ని ఎత్తుకుని ముద్దుగా ''అమ్మడూ'' అన్నప్పుడు పంపు దగ్గర వంగొని నీళ్ళు పడుతున్న సావేరి ఒక్కసారిగా తలెత్తి అతని వైపు చూసింది.

''అమ్మడూ!'' ఆమాట వింటుంటేనే వళ్ళంతా ఏదో అనిర్వచనీయమైన అనుభూతితో, ఆశ్లేషపూరితమైన పులకరింతతో నిండిపోతోంది ఆమె మనసు. తను చిన్నప్పుడు పారేసుకున్న వస్తువేదో వెతక్కుండానే ఇప్పుడు దొరికినట్లనిపిస్తోంది.



ఆమె అలా ఫ్రీజ్ అయిపోయి తన వైపు చూడటాన్ని అభిమన్యు చూడకుండా వుండలేకపోయాడు. తను అమితంగా ఇష్టపడే చిన్నపిల్లల్ని అలా ముద్దుగా 'అమ్మడూ' అంటూ పిలవడం అతనికి అలవాటు. కానీ అతనికి తెలీదు. ఆమెను కూడా చిన్నప్పుడు ఇంట్లో అంతా అలానే పిలిచేవారని!

''అమ్మడూ..'' అంటూ అమ్మానాన్నలు ఒక్కగానొక్క కూతురని ఎంతో గారాబం చేసేవారు. అన్నయ్యలు కూడా ఎంతో అల్లారుముద్దుగా ఎత్తుకుని ఆడించేవారు అమ్మడూ...అమ్మడూ అంటూ!

ఇక పెళ్ళయ్యాక తన పేరు 'ఒసేయ్', 'ఏమేవ్', 'ఇదిగో'గా రూపాంతరం చెందింది. పెళ్ళయ్యాక మొదటి రాత్రి, భర్త మొదటిసారి 'సావేరీ' అని పిలిచినప్పుడు 'సావేరి కాదు అమ్మడు' అని సరిచేసింది వెంటనే. 'నువ్వేమీ ఐదారేళ్ళ బొప్పివి కాదు' అని భర్త ఆ క్షణం విరుచుకు పడ్డప్పుడు సరిగ్గా అప్పుడే 'అమ్మడు'గా చచ్చిపోయింది.

తిరిగి ఇన్నాళ్ళకు ఆపేరు వింటున్నప్పుడు జీవంతో కూడిన చిరునవ్వు చోటు చేసుకుంది చాన్నాళ్ళ తరువాత. అలాగే కళ్ళార్పకుండా అభిమన్యు వైపు చూస్తుండిపోయింది కొంచెంసేపు. అతనిలో ఏదో ఆకర్షణ! నిజానికి అతన్ని చూస్తుంటే తన బాల్యమే తిరిగొచ్చినంత సంబరంగావుంది సావేరికి.


నీళ్ళు పట్టడం ఆపేసి వెళ్ళి లోపల మంచం మీద వాలింది సావేరి. ఎదురుగా గోడకు వేలాడుతోన్న తన పెళ్ళి ఫోటోలో తన పక్కన భర్త స్థానంలో వున్న రాఘువను చూడటానికి ఎప్పట్లానే మనసు ఎదురు తిరుగుతోంది. అయిష్టత ప్రవాహమై పొంగుతోంది.

తమ పెళ్ళయి ఐదారేళ్ళు కావస్తోంది.

కానీ ఇంకా తన భర్త పరాయి మగాడిలానే అనిపిస్తాడు సావేరికి. ఇప్పటికీ భర్త గదిలోకి వెళ్ళడానికి సంకోచిస్తుంటుంది. ఎందుకంటే అత్తగారు ఆడిపోసుకుంటారనీ కాదు, తోడికోడలు గుసగుసలాడుతుందనీ కాదు, ఆడపడుచు ఫక్కున నవ్వుతుందనీ కాదు లేక పెళ్ళికాని మరిది తొంగి చూస్తాడనీ కాదు-ఎక్కడ భర్త చిరాకుపడతాడోనని!

అలా సాయంత్రాలు షికారుకో సినిమాకో తీసుకెళ్ళమని అడగాలనిపిస్తుంది. కానీ అడగదు. ఎప్పుడైనా ప్రయాణం చేస్తున్నప్పుడు కంటికి కనుకుపట్టి భర్త భుజం మీద వాలాలనే అనిపిస్తుంది. కానీ అలా చేయదు. కారణం ఎక్కడ భర్త విసుగు ప్రదర్శిస్తాడోనని!

భార్య కూడా ఓ మనిషేననీ, ఆ మనిషికీ కొన్ని కోరికలుంటాయన్న ఈస్తటిక్




సెన్స్ అతనికి ఎందుకులేదో ఏమో! భార్య దగ్గర ఎప్పుడూ రిజర్వ్‌డ్‌గా వుండాలి. ఏమాత్రం చనువిచ్చినా చులకనై పోతాం- అన్నదే అతనికి తెల్సిన కామన్ సెన్స్!

అసలు రాత్రి ఆ కొద్దిసేపూ తప్పించి తరువాతంతా అసిధారావ్రతమేగా వాళ్ళిద్దరి మధ్యా!

అదైనా కేవలం కొన్ని నిముషాలు మాత్రమే! తన భర్త రాఘవ దృష్టిలో రాత్రంటే ఒక కౌగిలింత, రెండు ముద్దులు, మూడు క్షణాలు! కాకపోతే రెండు మెలికలు, నాలుగు వంపులు, ఆరు క్షణాలు!! అంతకుమించి అతనికి మరే సరసమూ తెలీదు. మరే శృంగారమూ ఎరుగడు. అది దాటి మోతాదు మించితే దాన్ని 'బూతు' అనుకుంటాడు పిచ్చి మానవుడు.

''అది బూతు కాదు సృష్టిరహస్యం. దాన్ని బూతు అనుకుని నీ తల్లిదండ్రులు ఎడంగా వుండుంటే నీకసలు సృష్టిలో స్థానమే వుండుండేది కాదు'' అని అతన్నెవరూ చాచి చెంపకాయ కొట్టినట్లు చెప్పలేదు మరి!

అంతేకాకుండా ఆ సుఖాన్ని అతనొక్కడే అనుభవించాలి. ఏమాత్రం భార్య చొరవ తీసుకున్నా ఆమె చెంప ఫెళ్ళుమని మ్రోగుతుంది. ఆ మోతలోంచి ''నీకు కోరిక పెరిగిపోతోంది. ఆడదానివి అదుపులో వుంచుకో'' అన్న శబ్దం వినిపిస్తుంది. రెండు దిళ్ళూ పరిచిన పరుపు మంచం మీద కౌగిలింత అంటే నాలుగు చేతులూ చుట్టుకోవడమని తెల్సుకోలేకపోవడం అతని పాపం! ఆమె దురదృష్టం.

ఈమధ్య అయితే అసలు అది కూడా లేదు. అతను ఆల్కహాల్ మత్తుకు బానిసైన తర్వాత ఆ మూడు క్షణాల చీకటి ప్రహసనం జరిగి కూడా చాలా కాలమైంది.

ఏ అర్ధరాత్రో ఇంటికి చేరుకుంటాడు రాఘవ. తూలుకుంటూ వచ్చి అలా మంచం మీదకు చేరగానే గుర్రుపెడతాడు. అప్పుడు ఆ గదంతా విస్కీ వాసనతో నిండిపోతుంది.

పాపం! ఆమె నలక్కుండానే తెల్లచీరను విప్పేస్తుంది. వాడకుండానే రాలకుండానే తలలో విరజాజుల్ని తీసేస్తుంది. 'హతవిధీ! నాకెందుకు అగ్నిపరీక్ష?' అన్న ప్రశ్న ఆ సమయంలో ఆమెకు ఊతపదం!

ఒక్కసారిగా తనని అతని గాఢ పరిష్వంగంలో బంధించి తన శరీరాన్ని పిండి పిండి చేసేట్టు నలిపేస్తే ఎంత బావుణ్ణు! అతని ప్రేమ హస్తంతో పిడికిలి చేసి తన వంటిపై పిడిగుద్దులు గుద్దితే ఇంకెంత బావుణ్ణు! అతని పెదాలతో తన పెదాలపై ఆత్మనంతా కుదిపే ముద్దుల వర్షం కురిపిస్తే ఎంతెంత బావుణ్ణు!

పెళ్ళయి ఐదేళ్ళు పూర్తయి అందులో సరిగ్గా కాపురం చేసిన మూడేళ్ళలో ఏ ఒక్క రాత్రయినా తను రతిలో రససిద్ధి పొందిన దాఖలాలున్నాయా?

''భర్త దరిద్రుడయినా దుర్గార్గుడైనా, అందవిహీనుడైనా, వ్యభిచారియైనా అతన్నే భార్య దైవంగా భావించవలెను'' అంటూ ఆమెకు పెళ్ళికాకముందు తల్లి నూరిపోయిన కుమారీ శతకం చెబుతోంది.

కాపురం చేయలేనివాడు నపుంశకుడైతే ప్రస్తుతం తన భర్త కూడా అంతే కదా! అదేమీ తెలియని తన అత్తగారు మామగారు ఒహటే పోరు పెడుతుంటారు ''పిల్లల్ని కనలేని గొడ్రాలా'' అంటూ! ''లోపం తనలోలేదు నీ కొడుకులోనే వుందీ'' అంటూ పెద్దగా అరవాలనిపిస్తుంది అత్తామామగార్లు అలా పోరుపెడుతున్నప్పుడు. కానీ పెళ్ళికాకముందు తన చేత తల్లి బట్టీయం వేయించిన కుమారీశతకంలోని పద్యాలు, అప్పగింతలనాడు చెప్పిన అమ్మ మాటలు తనకు తెలీకుండానే తన నోరు నొక్కేస్తున్నాయి.

ఈమధ్య సావేరి ఇంట్లో అందరికన్నా ముందే నిద్రలేస్తోంది, ఉదయాన్నే ఆవేళకు ఎదురింటి మేడమీద ఎక్సర్‌సైజు చేస్తున్న అభిమన్యుని చూడటం కోసం! త్వరగా సాయంత్రం అయితే బావుణ్ణు అని కోరుకుంటుంది, ఆఫీసు నుంచి తిరిగొచ్చిన అభిమన్యు మేడమీద నిల్చొని తన వైపు చూస్తూ ముసి ముసి నవ్వులు నవ్వుతుంటే దొంగ చూపుల్లో అతన్ని చూడటం కోసం!!

★★★

బాగా రాత్రయింది. భర్త గుర్రుపెట్టి మరీ నిద్రబోతున్నాడు. సావేరికి మాత్రం కంటిమీద కునుకులేదు. ఏదో నిర్ణయానికి వచ్చినదానిలా మంచం మీంచి లేచింది.

హాల్లో అత్తగారు, మామగారు ముసుగుతన్ని నిద్రపోతున్నారు. మిగిలినవాళ్ళు ఎవరిగదుల్లో వాళ్ళు అదే అవస్థలో వున్నారు.

చిన్నగా శబ్దం కాకుండా తలుపు తీసింది. బయటకొచ్చి ఎవరూ చూడటం లేదని నిర్ధారించుకుని వడివడిగా అడుగులేసుకుంటూ ఎదురింటి మేడమీదకు చేరుకుంది.

అది అభిమన్యు అద్దెకుంటున్న గది! చిన్నగా తలుపు తట్టింది. అభిమన్యు మగత కళ్ళతో వచ్చి తలుపు తీసి ఎదురుగా నిల్చొని వున్న ఆమెని చూసి కళ్ళు పెద్దవి చేసి ఆశ్చర్యంగా చూశాడు సావేరి వైపు.

ఆమె మాత్రం అతన్ని అడక్కుండానే లోపలకు అడుగువేసింది. అడక్కుండానే తలుపులు కూడా మూసివేసింది. అడక్కుండానే అతన్ని గట్టిగా కావలించుకుంది.

ఇక అప్పుడు మాత్రం అతను గట్టిగా ఆమెను గుండెలకు హత్తుకోకుండా వుండలేకపోయాడు. అదీ కౌగిలింత అంటే-నాలుగు చేతులూ చుట్టుకున్న కౌగిలింత!

కొన్నేళ్ళుగా ఆమె తన గుండెలమీద ఎత్తులు పొంగి ఆ ఎత్తులు కనబడకుండా ఓణీలు వేసుకున్న నాటినుండి కలలు కన్న కౌగిలింత, కోరుకున్న సంగమం ఇప్పుడామెకు స్వంతమైంది!

ఇప్పుడామె పూర్తి నగ్నంగా వుంది. తల్లి కడుపు చీకట్లోంచి వెలుతురులో పడ్డప్పటి దిగంబరత! కానీ ఇప్పుడు వెలుతురులోంచి చీకట్లోకి వెళ్ళిన తర్వాత దిగంబరత!

బయట ఆకాశం బాగా మేఘాలు పట్టివుంది. అప్పుడే ఓ

## A జోక్స్

### పేషెంట్

''నిన్నటి వరకూ కోమాలో వుండి, కొంచెం కోలుకుంటున్న పదవ నంబర్ రూమ్‌లోని పేషెంట్ చనిపోయాడు డాక్టర్'' చెప్పింది నర్స్.

''అంత సడన్‌గా ఎలా పోయాడంటావు?'' అయోమయంగా అడిగాడు డాక్టర్.

''పేషెంట్ కోమాలోనే వున్నాడు కదాని..నిన్న సాయంత్రం ఆ రూమ్‌లోనే నేను బట్టలు మార్చుకున్నాను...'' సిగ్గుపడుతూ చెప్పింది నర్స్.

-తిప్పన వెంకటేశ్వరరావు (ధర్మవరం)

★★★

### ఎక్స్‌పర్ట్

ఎప్పటినుంచో అరవింద్‌పై మోజుతో వున్న లలిత ఓ రాత్రి రమ్మని పిలిచింది. అరవింద్ ఆత్రంగా ఆమెను దగ్గరగాతీసుకోబోయాడు.

''అరవింద్ చేతులకి 'గ్లౌసెస్' వేసుకో. మా ఆయన సింగర్ ప్రింట్స్ ఎక్స్‌పర్ట్ కదా'' చెప్పింది లలిత.

-పి.శ్రీనువాసవర్మ (మరువల్లి)

మగమేఘం ఆడమేఘాన్ని తాకింది కాబోలు వున్నట్లుండి ఓ మెరుపు మెరిసింది. ఆ మెరుపు తర్వాత జల్లు..చిరుజల్లు చిన్నగా మొదలైంది.

ఆ సమయాన వారిరువురి తనువులూ ఒకటీ ప్లస్ ఒకటీ ఈజీ ఈక్వల్ టూ ఒక్కటీ అయ్యి ఒక గంట దాటి అద్వైతసిద్ధి పొందాక ఈలోకాన్నే మర్చిపోయిన అమృత ఘడియల్లోంచి రాలేక రాలేక బయటకొచ్చి ఆమె అంది..''ఇక వదులు నేనెళ్ళిపోతాను.''

అభిమన్యు మాత్రం ముక్తాయింపు అన్నట్లుగా పరిష్వంగం మరింత గాఢం చేస్తూ ఎంతకూ వదలడం లేదు.

అతని చేతులు తన నుంచి తీయడానికి ప్రయత్నిస్తోంది. కానీ ఆ చేతులు అక్కడ్నుంచి కదలడం లేదు.

వెంటనే కళ్ళు తెరిచి చూసింది సావేరి. కొంచెంసేపు దాకా తేరుకోలేకపోయింది. అంటే ఇదంతా కలా! కేవలం కల మాత్రమేనా!

తనుంది అభిమన్యు గదిలో కాదా! విస్కీ వాసన, కాలిన సిగరెట్లు కంపుతో నిండిన గదిలోనే తనుంది. భర్త చెయ్యి ఆమె జఘన భాగం మీద తచ్చాడుతోంది.

ఉన్నట్టుండి భర్తవైపు తిరిగి తన చెయ్యిని అతని మీదకు వేసి అతనిలో ఒదిగిపోవాలనిపించింది. చిన్నగా తన చేతిని భర్తమీద వేసింది.

సరిగ్గా అప్పుడు ఎప్పట్లానే రాఘవ ఆమె చెయ్యిని విసిరికొట్టినంత పనిచేసి అటువైపు తిరిగి పడుకున్నాడు. మరలా అసిధారావ్రతం! రెండు దిళ్ళూ పరిచిన ఆ మంచం మీద వాళ్ళిద్దరూ చిలక్కొయ్యకు తగిలించిన లుంగీ, చీరల్లా మాత్రమే మిగిలిపోయారు!

తెల్లారింది. ఇంటిపనీ, వంట పనీ చేసుకుంటుందన్న మాటేకానీ రాత్రి తనకొచ్చిన కల తాలూకూ జ్ఞాపకం మాత్రం ఆమెను అంటిపెట్టుకుని వుంది అలా..

కానీ ఎందుకో అభిమన్యుతో ఆ ఊహ తప్పేమో అని కూడా అనిపించిందామెకు. మనసులో భర్తక్కాకుండా మరొకరికి చోటిస్తే అది మానసిక వ్యభిచారంతో సమానం కదా అన్న భావన కూడా తొణికిసలాడింది ఆమెలో.

వెంటనే మరలా ''ఊహే కదా తప్పేంటి?'' అని తనకు తానే సంజాయిషీ ఇచ్చుకుంది. ''ఓ వేళ నిజమే అయినా కూడా తప్పా?'' అన్న ప్రశ్న ఉద్భవించడానికి సిద్ధంగా వుంది.

అలా ఉద్భవించిన తర్వాత తనలో...సంఘర్షణ మొదలైంది. బయలాజికల్ నీడ్- ఇన్‌డీడ్- నీడ్ ఫర్ కంపల్షన్ వయస్సును దాటలేదు కదా ఆమెలో!

అందుకే అనేకానేక ఆలోచనల తర్వాత..ఆమె చిన్నగా ఆమెను గెలిచింది.

దాని ఫలితమే- ఆరోజు సాయంత్రం అభిమన్యుతో చాలాసేపు కళ్ళతోనే భాష్యం చేసింది. ఆ మూగ బాసల అనంతరం ఎప్పట్లా కాకుండా ప్రత్యేకంగా తలంటుకుంది.

కట్టుకున్న తెల్లని నైలాన్ చీరలోంచి బ్రా వేసుకోకుండానే జాకెట్టు వేసుకుంది కాబోలు అదీ తెల్లనిదే ఆమె శరీరం మరింత ఎగ్జయిటింగ్‌గా కనిపిస్తోంది. తలలో సన్నజాజీ పూలమాల కూడా తురుముకుంది.

ఈ రాత్రి ఎలాగైనా అభిమన్యు దగ్గరకు వెళ్తే..అమ్మో వెళ్తే! మరలా ఆమెలో...సంఘర్షణ!

ఓ వారం క్రితం అతను సూపర్ మార్కెట్ దగ్గర కల్సినప్పుడు తనతోమాట్లాడిన మాటలు గుర్తొచ్చాయి. అభిమన్యుకి తనంటే వల్లమాలిన ప్రేమ..అభిమానం అట? ''మీ కోసం నేను ఏం చేయడానికైనా సిద్ధమే!'' అంటూ ఎంతో ఎమోషనల్‌గా మాట్లాడాడు.

ఇంట్లో అందరూ భర్త రాఘవతో సహా గాఢ సుషుప్తిలో వున్నారు. ఆమె చిన్నగా మంచం మీంచి లేచి తలుపు శబ్దం కాకుండా తీసింది.

కానీ మనసులో ఏదో మూల భర్తను మోసం చేస్తున్నానేమో అన్న భావన మసక వెల్తురులా మసక మసకగా మెదిలింది.

అలా అంటే తనని భర్త చేయడం లేదా మోసం! ఆలశ్యంగా వచ్చిన అర్ధరాత్రిలు ఎన్నిసార్లు భర్త తలలో చిక్కుకున్న ఎవర్తివో పూల రేకులు, అతని చెంపలమీద లిప్‌స్టిక్ మరకలు గమనించలేదు తను!?

మరి తను మాత్రం ఇలా అసంతృప్తితో, అయిష్టంతో, అశాంతితో ఎన్నాళ్ళు ఎన్నేళ్ళని సమిధిలా కాలిపోవాలి? జీవితాంతం ఇలా తన భర్తకు బలిపశువై తను బలి కావల్సిందేనా? గొడ్రాలివంటూ చేసే అత్తామామగార్ల గొడవను మూగగా భరించాల్సిందేనా?!

ఓ బిడ్డకు తల్లి అయితేనే ఆడదాని జీవితానికి సార్థకత పరిపూర్ణత అంటారు కదా! అలా ఆలోచిస్తే ఈ జన్మకు రాఘవ ద్వారా సార్థకత, పరిపూర్ణత సాధ్యం కాదేమో!

అంతే! ఇక ఆలోచించాల్సిన అవసరం లేదనుకుంది సావేరి. బయట పండు వెన్నెల..మగత నిద్రలోంచి తలుపు తీసి సావేరిని చూసి అవాక్కయిపోయాడు అభిమన్యు. అతని ఆనందానికి ఆసమయంలో పట్టపగ్గాలు లేవు.

ఆ వెన్నెలరాత్రి అతని బాహువుల్లో ఆమె బందీయైన ఆ అద్భుత అమృత ఘడియల ఆనంద హేలలో 'దాన్ని' ఆమె ఒక కౌగిలింత, రెండు ముద్దులు, మూడు క్షణాలు అని అనుకోలేదు. రెండు మెలికలు, నాలుగు వంపులు, ఆరు నఖ దంతక్షతాలు అని అనుకోలేదు. చీకటి ప్రహసనం అన్న భీతి భావన ఏమాత్రం కలగలేదు.

దాన్ని ఆమె ఓ మహాకార్యమనీ, పురుషుడు ప్రకృతి స్త్రీలో లీనమయ్యే అద్భుత కార్యక్రమం అనీ, ఓ మహాయజ్ఞమనీ, పవిత్ర ప్రహసనమనీ భావించింది.

**చిన్నగా శబ్దం కాకుండా తలుపు తీసింది. బయటకొచ్చి ఎవరూ చూడటం లేదని నిర్ధారించుకుని వడివడిగా అడుగులేసుకుంటూ ఎదురింటి మేడమీదకు చేరుకుంది. అది అభిమన్యు అద్దెకుంటున్న గది! చిన్నగా తలుపు తట్టింది. అభిమన్యు మగత కళ్ళతో వచ్చి తలుపు తీసి ఎదురుగా నిల్చొని వున్న ఆమెని చూసి కళ్ళు పెద్దవి చేసి ఆశ్చర్యంగా చూశాడు సావేరి వైపు.**

అనుభవించింది.

మరికొంత సేపటికి చుట్టుకున్న నాలుగు చేతులూ విడిపోయాక అతను ఆమె చెవిమీద మునిపంటితో కొరుకుతూ ''నిన్ను నేను ఎప్పటికీ మర్చిపోలేను అమ్మడూ! నీకు తెల్సా నాకిదే మొదటి అనుభవం! స్త్రీ సాంగత్యంలోని స్వర్గసుఖాలను నా తనువుకూ, మనసుకూ ఆవిష్కరింపజేశావు. ఇందులో ఇంత దివినీ భువినీ ఏకం చేసే స్వర్గం వుందని ఇప్పుడే అవగతం చేసుకున్నాను. థాంక్యూ అమ్మడూ!'' అన్నాడు మహదానందంతో, దాన్ని మించిన తన్మయత్వంతో.

అప్పుడామె మనసులో అనుకుంది. ''నాకు మాత్రం కాదా! రెండు శరీరాల రాపిడి అన్న భ్రమలోంచి బయటపడవేసి మధురాతి మధుర మహనీయ వసంతగానాన్ని ఆలపింపజేసిన మమేకమే తొలి అనుభవం అయితే నాక్కూడా ఇదే మొదటి అనుభవం! థాంక్యూ అభిమన్యు!''

సరిగ్గా ఈ రాత్రికి కొన్ని పగళ్ళ తర్వాత అభిమన్యు, సావేరిలు ఓ మంచి అవగాహనకొచ్చారు.

అంతే! అలా రావడం ఆలశ్యం-

అభిమన్యు మేడమీద గది ఖాళీ చేశాడు.

సావేరి భర్త రాఘవ జీవితాన్ని ఖాళీ చేసింది! ★